विधायी II अनुभाग
राजभाषा खण्ड
डा. सं. ........
तारीख........

रिजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 43-00 Paise
మూల్యము : రూ. 43-00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड, १३ |
| **No. 2** | **New Delhi** | **Wednesday** | **13th October, 2004/30 Bhadrapadh** | **Vol. 13** |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రొసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంధ్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971

## (1971 లోని 52వ చట్టము)

(11 డిసెంబరు, 1971)

**చిన్న నాణెములను కరగించుటను లేక నాశనము చేయుటను, కరగించుటకై లేక నాశనము చేయుటకై చిన్న నాణెములను కూడబెట్టుటను నివారించుటకు మరియు అందుకు సంబంధించిన లేక వాటికి అనుషంగికమైన విషయములకు నిబంధనలు చేయుటకైన చట్టము**

దేశములో చిన్న నాణెముల కొరత తీవ్రముగా ఉన్నందున జనసామాన్యము యొక్క హితముకై అట్టి కొరతను తొలగించుటకు చర్యలు తీసికొనుట ఆవశ్యకమై నందున--

భారత గణ రాజ్యము యొక్క ఇరవై రెండవ సంవత్సరములో ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 అని పేర్కొనదగును. — సంగ్రహనామము, మరియు కాలావధి.

*(2)

2. ఈ చట్టములో, సందర్భమును బట్టి వేరు అర్థము ఉన్ననే తప్ప; — నిర్వచనములు.

(ఎ) "టంకసాల" అనగా భారత ప్రభుత్వ టంకసాల అని అర్థము;

(బి) "చిన్న నాణెము" అనగా ఒక రూపాయ కంటె తక్కువ విలువ కలిగియుండి, భారత నాణెముల పద్ధతి చట్టము, 1906 (1906 యొక్క 3వ చట్టము) క్రింద శాసనసమ్మతముగా చెలామణియగునట్టి ఏదైన నాణెము అని అర్థము.

3. (1) ఏ వ్యక్తియైనను-- — చిన్న నాణెమును కరగించుట లేక నాశము చేయుటపై నిషేధము.

(ఎ) ఏదైన చిన్న నాణెమును కరగించరాదు లేక నాశము చేయరాదు; లేక

(బి) తన స్వాధీనము, అభిరక్ష లేక నియంత్రణలో ఈ క్రింద తెలిపిన నాణెములను ఉంచుకొనరాదు, అనేవనగా:-

(i) కరగించబడిన స్థితిలో ఉన్నదైనను సాంద్రిత స్థితిలో ఉన్నదైనను ఏదైన కరగించబడిన నాణెము; లేక

(ii) నాశనమైన లేక వికృతమైన స్థితిలోనున్న ఏదైన చిన్న నాణెము; లేక

---

*(2) 1974లో 49వ చట్టము ద్వారా తొలగించబడినది.

(iii) చిన్న నాణెములను కరగించు లేక నాశము చేయు ప్రయోజనము కొరకు తన స్వాధీనము, అభిరక్ష, లేక నియంత్రణలో అట్టి నాణెములను ఉంచుకొన్నాడని సూచించు పరిస్థితులలో, తన యుక్తమైన అవశ్యకతలకు మించి అధికముగానున్న చిన్న నాణెములు.

విశదీకరణ:- ఒక వ్యక్తికి చిన్న నాణెముల యుక్తమైన ఆవశ్యకతలను నిర్ధారణచేయు నిమిత్తము ఈ క్రింద తెలిపిన విషయములను తగురీతిగా దృష్టి యందుంచుకొనవలెను:-

(i) అతనికి ప్రతి దినము మొత్తము చిన్న నాణెములు ఎన్ని కావలసియుండును;

(ii) అతని వర్తకము, ఆజీవిక లేక వృత్తి స్వభావము;

(iii) అతడు చిన్న నాణెములను ఆర్జించు పద్ధతి;

(iv) అట్టి చిన్న నాణెములను అతడు ఏ రీతిగా మరియు ఏ స్థానమందు తన స్వాధీనమునందు ఉంచుకొన్నాడు, కలిగియున్నాడు లేక నియంత్రణ చేయుచున్నాడు.

(2) ఏదైన చిన్న నాణెములు తయారుచేయుటకు ఉపయోగించబడు ఏదేని లోహములో ధాతు మిశ్రమములు ఏ అనుపాతములో ఉండునో, అదే అనుపాతము గల ధాతు మిశ్రమమును కలిగియున్న ఆ లోహమును తన స్వాధీనమునందు ఉంచుకొనియున్న ఏ వ్యక్తియైనను, తద్విరుద్ధముగా రుజువు చేయబడువరకు, ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించినట్లు పురోభావన చేయబడవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేక (2)లో నున్నదేదియు టంకసాలకు వర్తించదు.

3వ పరిచ్ఛేదమును ఉల్లంఘించినందుకు శిక్ష.

4. యుక్తమైన కారణమేదియు లేకుండ 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఏదేని నిబంధనను ఉల్లంఘించు ఏ వ్యక్తియైనను మూడు మాసములకు తక్కువ కాకుండను అయిదు సంవత్సరములకు మించకుండను ఉండగల కారావాసముతో శిక్షింపదగియుండును; యుక్తమైన కారణమేదైన ఉన్నపుడు దానిని రుజువుపరచు భారము ఆ వ్యక్తిపైయుండవలెను.

కంపెనీలచే అపరాధములు.

5. (1) ఈ చట్టమునకు విరుద్ధముగా ఏదైన అపరాధము ఒక కంపెనీచే చేయబడినయెడల, ఆ అపరాధము జరిగినపుడు ఆ కంపెనీ యొక్క వ్యాపార నిర్వహణ భారమునువహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతి వ్యక్తి ఆ అపరాధము చేసినట్లుగా భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము జరిగినదని గాని, అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తాను తీసికొనినట్లుగాని

రుజువు చేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు, అతనిని శిక్షకు పాత్రుని చేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద ఏదైన అపరాధము ఒక కంపెనీ చేసియుండి, ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి, లేక ఇతర అధికారి యొక్క సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక అతని నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువు పరచబడినయెడల, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి, లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధము చేసినట్లు భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడు అగును.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము-

(ఎ) "కంపెనీ" అనగా ఏదైన నిగమనికాయమని అర్థము; ఈ పదపరిధిలో ఏదైన ఫర్మ్, సొసైటీ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) డైరెక్టరు అనగా--

(i) ఒక ఫర్మ్‌కు సంబంధించినపుడు, ఆ ఫర్మ్‌లో భాగస్వామియని అర్థము;

(ii) ఒక సొసైటీకి లేక వ్యక్తుల ఇతర అసోసియేషనుకు సంబంధించినపుడు సందర్భానుసారముగా ఆ సొసైటీ లేక ఇతర అసోసియేషను యొక్క నియమముల క్రింద ఆ సొసైటీ, లేక ఇతర అసోసియేషను యొక్క వ్యవహారముల నిర్వహణ అప్పగించబడిన వ్యక్తి అని అర్థము.

6. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 (1898 యొక్క 5వ చట్టము)లో ఏమియున్నప్పటికినీ, ఈ చట్టమునకు విరుద్ధమైన అపరాధములు, సంజ్ఞేయములు మరియు బెయిల్‌నకు యోగ్యములు అయియుండవలెను కాని రాజీకి వీలుకానివై యుండవలెను.

అపరాధములు, సంజ్ఞేయములు, బెయిల్‌నకు యోగ్యములై యుండుట మరియు రాజీకి వీలులేనివై యుండుట.

7. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 (1898 యొక్క 5వ చట్టము) యొక్క 260వ పరిచ్ఛేదములో ఏమున్నప్పటికినీ, ఈ చట్టమునకు విరుద్ధమైన అపరాధములు ఒక ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుచే, లేక మొదటి తరగతి మేజిస్ట్రేటుచే సంక్షిప్తముగా విచారణ చేయబడవచ్చును.

అపరాధములు సంక్షిప్తముగా విచారణ చేయ బడవచ్చును.

8. దేని విషయములో ఈ చట్టమునకు విరుద్ధముగా ఏదైన అపరాధము చేయబడినదో ఆ చిన్న నాణెము లేక లోహము ప్రభుత్వమునకు సమపహారణ చేయబడవలెను.

సమపహారణ.

9. అపరాధుల పరివీక్షణ చట్టము, 1958లో నున్నదేదియు ఈ చట్టమునకు విరుద్ధమైన ఏదేని అపరాధమునకు వర్తించదు.

1958 యొక్క 20వ చట్టపు నిబంధనలు ఈ చట్టము క్రింది అపరాధములకు వర్తించకుండుట.

10. చిన్న నాణెముల (అపరాధముల) అధ్యాదేశము, 1971 (1971 యొక్క 15వ అధ్యాదేశము) ఇందుమూలముగా రద్దు చేయబడినది.

రద్దు.